కుంటూ పడుగులెత్తే గుర్రబ్బళ్ళూ, హాయినీ తృప్తినీ సూచించేముఖాల్లో, లోకం ఎంతో ఆనందదాయకమైందని సూచించే చిరునవ్వుల్లో, ముందేదో మించిపోయ్యే ఆనందం వున్నదన్నట్టు చకచకా సాగిపొయ్యే జనమూ కనిపిస్తున్నారు. వీళ్ళందరూ ఎలాసంపాయించి బతుకుతున్నారు? తనలాంటి సమస్యలు వీళ్ళకెందుకు లేవు? ఎదురుగుండా కిల్లీ షాపువాడు, ఇంట్లోదీపపు బుడ్డిఅయినా-కొట్టుమీద దేదీప్యమానంగా వెలిగే రెండు పెట్రోమాక్స లైట్లతో తనూ తనజీతగాడూ తీరికలేకుండా ఎలాఅమ్ముకొగలుగుతున్నారు? దేశంలో కరువని పత్రికల్లోని వార్తలూ. ఆకలిమీద కవిత్వమూ—ఇవన్నీ ఎంత అబద్ధమో తనుచూసే దృశ్యమే చెప్తోంది. కాని తనలాగు వీళ్ళందరూ విచారంగా కనిపించరేం?

తను 'ఆర్ట్సు' పరీక్ష ప్యాసయ్యాడు కాని, సంపాదన 'ఆర్టు' మాత్రం అందులోలేదు. షేక్సపియరూ, రస్కిన్, మొదలైన ఆంగ్లకవుల రచనలూ, తిక్కన పోతనా మొదలైన ఆంధ్రకవుల రచనలూ—తను చదివి అర్థంచేసుకున్నాడు కాని,-అందులో బతికే విధానాన్ని గూర్చిన ఛాయన్నా లేదు. వాళ్ళకూ, వాళ్ళశాబులకూ కూడా ఆసమస్యే లేదు కాబోలు!...ఇలా నిలబడి తను ఎన్నాళ్ళు ఆలోచిస్తే దీనికిలకం తెలిసేట్టు? ఈ పరాయివ్వాళ్ళో, తన ఇంటికి ఐదువందలమైళ్ళ దూరంలో నిలబడి, గొంతెత్తి వడ్చినా—ఎవరికి వినుపిస్తుంది కనక?

"నమస్కారం—పంతులుగారూ!"

ఉలిక్కిపడి చూశాడు; ఒక నల్లటివాడు పక్కగా నిల
డి నవ్వుతూ వినయంగా నమస్కరిస్తున్నాడు. వాడి రూపం
రా స్తే తిరిగి నమస్కరించ బుద్ధిపుట్టక, తల కొద్దిగావొంచి,
ం?' అన్నట్టు కళ్ళు ఎగరేసి ప్రూరుకున్నాడు.

"ఏక్కడికన్నా తీసుకు వెళ్ళమంటారా?" అన్నాడు
ాడు మెల్లిగా.

"ఎక్కడికీ?" అన్నాడు; వాడిభాష ప్రసాద్‌కు ఇంకా
ర్థమవలేదు.

"భలేభలేవాళ్ళున్నారు—కళ్ళు మిరిమిట్లుగొలిపే-"

"ఊహుఁ" అర్థమౌతోంది; భావం షేక్స్పియర్
టకంలోలాగు క్లిష్టంగా మాత్రం తోచటంలేదు.

"ఒక్కసారి చూ స్తే—"

ప్రసాద్ చప్పున చలించాడు. ఆయీడులో అంతవరకూ
ుభవం లేనివాడు ఎవడైనా అంతేనేమో?

తలవూపి వాడివెంట నడువసాగాడు. ప్రసాద్ తన
ంస్యేనే మరచిపోయి, కొత్త ఆలోచనల్తోబుర్ర వేడెక్కిం
కో సాగాడు.

రెండుఫర్లాంగులు నడిచాక ఆతృతకొద్దీ, "ఇంకెంత
ారం?" అన్నాడు ప్రసాద్.

"అ కనపడేయిల్లే—"

ప్రసాద్ ఒక్కసారి వెనక్కి చూసి, తను వొచ్చినదారీ దూరమూ అర్థం చేసుకున్నాడు.

ఆ ఇల్లు అంతా వాడిసొంతమే ఐనట్టు-ఆ నల్లవాడు లోపలికిజొరబడి, ప్రసాద్‌ను కూడారమ్మన్నట్టు చూశాడు. ప్రసాద్ మొదట కొంచెం బెరుకుపడ్డాడు కాని, ముందు వాణ్ని నమ్ముకొని, వాడివెంట పడిచాడు.

చక్కగా అలంకరించిన గది; దేదీప్యమానంగా వెలిగే ఎలక్ట్రిక్ దీపం, పందిరి మంచంమీద, ఇస్త్రీమడతలు చెరగని తెల్లిటి మల్లెమొగ్గలాటి దుప్పటీ—ఎంతబాగుంది!

నల్లవాడు కుర్చీచూపి, లోపలికి వెళ్ళాడు.

కూర్చున్నందుకు ఏమన్నా తీసుకుంటారేమోనని పించే ఆ కుర్చీమీద ప్రసాద్ ప్రాణాలు బిగబట్టుకొని కూర్చున్నాడు.

మూడునిమిషాల్లో నల్లవాడు ఒక ఇరవైయేళ్ళ పడుచును వెంటబెట్టుకు వొచ్చాడు. ఆమె—నల్లవాడి వర్ణనకేమీ తీసిపోదు. ఆమెను చూస్తేనే కడుపు నిండుతుంది... ఎంత చెప్ప వాతావరణం!

సిగ్గుపడుతూన్న ఆమెతో, "చెప్పమ్మా—" అన్నాడు, నల్లవాడు.

"నైటుకా?" అందామె,-అది 'లైటో' 'నైటో' తెలియనంత నాజూకుగా.

"ఊఁ" అన్నాడు ప్రసాద్—ఒక గుటకమింగి.

''ఇరవై —''

ప్రసాద్ మొదట్లో చాలా ఆతృతపడ్డాడు-ఒక్క రాత్రి నా యీామె తనదాతుందేమోనని. దానికిగాను తన స్వమూ అర్పిద్దా మనుకున్నాడుకాని, ఆమె తన సగ్వ నికి పదింతలైకూర్చుంది.

''వెళ్దాం—'' అన్నాడు ప్రసాద్ నిరాశతో, మెల్లిగా బోతూ.

''కూర్చోండి— పోనీ ఇంత యిస్తామని చెప్పండి'' దామె.

ఇందులో బేరాలుకూడా వున్నయ్యని ప్రసాద్‌కు ట్టమొదటిసారి తెలిసింది; ఏవస్తువుకు ఎవరు ఎప్పుడు అధికారంతో ఇంత విలువని తేల్చివుంచారు కనుక?

సున్నా కొట్టెయ్యాలనేందుకు నోరాడలేదు. అంతకు న ఎంతైనా అప్పు చెయ్యాల్సిందే! తన దృష్టిలో ఆమె ందర్యం విలువ గొప్పగానేవుంది కాని—ఏవిధంగా బేరం సలైనా రెండుకు మించుతే మాత్రం లాభంలేదామె!

''ఒద్దులే —'' అన్నాడు ఇష్టంలేని చూపుల్తో ిఱుగుతూన్నట్టు.

''పోనీ నచ్చకపోతే—ఇంకా వున్నారు'' అని అందు న్నాడు నల్లవాడు. ఆమె మాట్లాడకుండా నిష్క్రమించింది. రసాగ్గా మరి ముగ్గురు వొచ్చారు. నెంబరువారీ సరుకులాగు

యీడులో అభిరుచికి తగినట్లు 'నీయిష్టం' అన్నట్టున్నారు. రేట్లు మాత్రం రెండు హస్తాలదాకా వున్నాయ్; తన దగ్గరే డబ్బుంటేనా—అసలు జీవితాంతంవరకూ యీ ఇల్లు వదు ల్తాడా?...తన ఊహాప్రపంచం లోంచి ఊడిపడ్డ దేవతల్లా గున్న వాళ్ళను చేతులారా వొదులు కోవాల్సి వొచ్చి నందుకు—ప్రసాద్ తన అసమర్థతను ఒక్క సారిగా, తను తలచనంత ఘోరంగా చూడగలిగాడు. తను చదువునే ప్పుడు ఉద్రేకం పొంగి రాసిన భావగీతికలు అంకితం వేసు కునే లెక్కన్నా మాట్లాడితే బాగుండుననిపించింది కాని— యీ దేవతలకు తనూ కాదు తన భావగీతికలూ కాదు— కావాల్సింది!

ప్రసాద్ అవస్థను గ్రహించలేక నల్లవాడు—అతనికి బాగా నచ్చచెప్పాలని చూశాడు కాని, చివరకు విసిగి, దారి లేక మెల్లిగా బైటికి దారితీశాడు.

రోడ్డెక్కగానే నల్లవాడు అన్నాడు:

"ఇంకా వున్నారు భలేవాళ్ళు" ప్రసాద్ నిరాశపడ కుండా చూడటం నల్లవాడి బాధ్యతాయె మరి!

ప్రసాద్ అడిగాడు: "ఇంట్లోకి వెళ్లేందుకు భయం లేదా?

"భయమేంటీ! వాళ్ళవృత్తి అదే—ఎవరుపడితే వాళ్ళే వెళ్ళొచ్చు—"

"నీకు వీళ్ళేమన్నా యిస్తారా"?

ప్రసాద్ దగ్గర సిగరెట్టు తీసుకొని వెలిగిస్తూ నల్లవాడు
ాబు చెప్పాడు:

"లేకపోతే యీ చాకిరీ చేనికీ? కమీషన్ యిస్తారు-"

"ఎంతా?"

"ఎంతేముందీ? రెండేసీ. మూడేసీ—ఐనా యీ కరువు
లంలో యేం చాల్తుంది బాబుగారూ?"

నల్లవాడు ఇంకో అరడజను ఇళ్ళు తిప్పాడు. ఇంటికి
వుడజను తక్కువ లేకుండా తాజా సరుకుంది. కాని వాళ్ళ
ళ్లు మాత్రం ప్రసాద్‌కు ఇప్పట్లో అందేటట్టు లేవు. అందు
మొదట్లోలాగే ప్రసాద్ కావాలని అన్నింటినీ వొదిలించు
న్నాడు.

"కాలవఅవతల ఇంకా వున్నయ్-" అన్నాడు నల్ల
డు. వాడు ఊరంతా తిప్పగల సామర్థ్యాన్ని సూచిస్తూ
ందుకు, వాడి ఓర్పుకు—ప్రసాద్‌కే ఆశ్చర్యం వేసింది.
కాక. ఇంకా ఎన్నిళ్ళు తిరిగినా, మంచి వస్తువుల్ని
ాస్తూ మార్కెట్‌లో తిరిగి—యేమీ కొనకుండానే బాధ
ట్టు—యీ లేనిపోని అవస్థకు గురికావటం ప్రసాద్‌కు
ాలా అనవసరంగా కనిపించింది.

"పోనిస్తూ—"అన్నాడు, విసుగు చూపిస్తూ.

"ఎబ్బే—భలేవాళ్ళండీ—"

తనకు నచ్చలేదని నల్లవాడు భ్రమ పడుతున్నాడు కా
ాబు! కాలేజీలో చదివేప్పుడు కుట్టించిన బాపతు తనబట్టల్ని

చూసి వెంటపడ్డాడు కాని, తన 'సర్స్' నే చూసినట్ట యితే—వాడు చేసిన పొరబాటుకు చాలా పశ్చాత్తాపపడి వుండేవాడు—అసలు పొరపాటేపడేవాడు కాదేమో? ముందు ఎట్లా వీణ్ని వదిలించుకోవటం?

"ఇప్పుడు తలకాయ నొప్పిగావుంది-"

"రెండుగంటలు తిరిగి వొదుల్తామా? ఫస్ట్‌క్లాస్—"

ఏక్లాసయినా లాభంలేదని వాడికి తెలియదు—

"రేపు—తప్పకుండా" అన్నాడు, వాణ్ని నమ్మించి, ఆశపెట్టన్నా వొదిలించుకుందామని.

"రేపెక్కడ కనిపిస్తారూ? లేక నన్నే మీదగ్గరికి రమ్మంటారా?" కాతాదారుల్ని ఎంతజాగ్రత్తగాచూస్తాడూ!

"ఎందుకూ! కాఫీహోటల్ దగ్గర్నే—ఇవాల్టి వేళకల్లా అక్కడే వుంటాను—"

"సరే...మామూలిప్పించండి"

అంతమంచి అందగత్తెల్ని చూపించిన వాడి కూలి డబ్బు లివ్వకపోవటం ప్రసాద్‌కు చాలా అన్యాయ మనిపించింది. బేరం కుదరకపోవటం వాడితప్పుకాదు కనుక, ఇది తప్పదు.

"ఎంతా?"

"మీకు తెలియందేముందీ?" తనకు తెలుస్తే వీడి సహాయందేనికో?

"రూపాయి చిల్లర లేదే?"

'ఇంకా చిల్లరకూడానా ? మీలాంటి మహారాజులే ఇట్లా ట్లాడితే ఎట్లా? ఈపాటికి నాలుగు బేరాలుకుదిరి మెని రూపాయిలన్నా పడాల్సింది...''

నల్లవాడి వాలకం బాగా లేదు; వాడి కోపానికి ప్రసాద్ ఏపడ్డాడు. లాభం లేదని ప్రసాద్ వాణ్ని రూపాయి ణతో వొదిలించుకున్నాడు.

మర్నాడు రాత్రి అదే కాఫీహోటల్ ముందు, అదేవేళకు ాద్ నిలబడి, రోడ్డుమీద తిరుగులాడే జనంవంక ఆత్రుత చూస్తూన్నాడు.

''నమస్కారమండీ—పంతులుగారూ !''

ఆ నల్లవాడు మళ్ళీ తయారయ్యాడు! ప్రసాద్ మాట్లాడ ా నిర్లక్ష్యంగా వాడివైపు చూశాడు.

వాడు అదేమీ లెక్క చెయ్యకుండా, ''ఇవ్వాళ కొత్తవి ుగొచ్చినయ్ - మీకు తప్పకుండా నచ్చుతయ్-'' ్నాడు.

''ఒద్దులే—''

''ఇంకా కొత్తఇళ్ళుసార్—''

''ఊహుఁ''

ఇంతలోనే నల్లవాణ్ని ఎవరోపిలిచారు : ''వస్తున్నా!'' ు ఆ కేకకు సమాధానం చెప్పి, ప్రసాద్‌కు కొత్తప్లేటు ిప్పాడు: ''అక్కడనిలబడ్డాడే—వాడు మావాడే; వాడి

చేతుల్లో సంసారులు ఎంతమంచి వాళ్ళున్నారని — పిలవమంటారా?''

ప్రసాద్‌కు మహా విసుగ్గావుంది. కోపంతో మొహం చిట్లించి అన్నాడు: "రాత్రిచూసినవిచాలు; ఆ అనుభవంతో ఇంతకుముందే ఇద్దర్ని తీసుకెళ్ళి నాలుగు రూపాయిలు సంపాయించుకున్నాను. యింకెవరన్నా కనిపిస్తారేమోనని—''

ఇంతలోనే నల్లవాడి స్నేహితుడు వొచ్చి, "ఏరా-పంతులుగారికి కావాలాయేం? భలేవాళ్ళు'' అన్నాడు.

నల్లవాడు, తెల్లమొగంవేసి నిట్టూర్చి, "అదికాదు-ఆయనకూడా మనలాగే ఎవరన్నా దొరుకుతారేమోనని చూస్తున్నాట్ట—' అని, తనవృత్తికి మరోకొత్త పోటీదారు తగిలినందుకు నొచ్చుకుంటూ వెళ్ళిపొయ్యాడు.

పుస్తకాలమీదా, కాలేజీ జీతాలమీదా తగలేసిన డబ్బుకన్న—నల్లవాడి రూపాయి ఇచ్చి రాత్రి అతి సులభంగా నేర్చుకున్న పాఠం తన బతుకు తెరువు చూపినందుకు ప్రసాద్ అమిత సంతోషంతో, "నల్లవాడే—గొల్లపిల్లవాడే'' అని కూనిరాగం తీయసాగాడు.

ఫిబ్రవరి, 1944